# మోదీ పాలలో భారత్ అభివృద్ధి అగ్రస్థానం

## రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం....

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు............



కోదాడ, జులై 15, ( వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధాని మోడీ పాలలో భారత్ రక్షణ, ఆర్థిక ,సాంకేతిక రంగాలతో పాటు దేశ ప్రజలకు విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు రికార్డు స్థాయిలో సమకూర్చి అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్ నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతంపై మమకారంతో బాధ్యత స్వీకరించిన అనంతరం చేపట్టిన తొలి పర్యటన ఇదేనన్నారు. ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణాలు జరిగాయన్నారు. రైల్వే వ్యవస్థ రోల్ మోడల్ గా రూపాంతరం చెందిందని, వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని, ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు. 56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో ఉందని, నాలుగుముస్లిం దేశాలలో ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు, సబ్మెరిన్లు, ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎదిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో 2047 కల్లా భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తమ పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్దతగా పనిచేశానని, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం, వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని, రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని, పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని, వ్యక్తిగత దూషణ సరికాదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని, స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం ఫరీడవిల్లుతుందని, ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని, సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు స్పష్టీకరించాలని హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ముత్తవరపు పాండురంగారావు, ముత్తినేని సైదేశ్వర రావు, తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలతొ,శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు, బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, చల్లా శ్రీలత రెడ్డి,బండారు కవితా రెడ్డి, నూనె సులోచన, వెంకట్రామయ్యా, అక్కిరాజు యశ్వంత్, జుట్టు కుండ సత్యనారాయణ, కనగాల నారాయణ , నాగాచారి, డాక్టర్ రంగాచారి, డాక్టర్ రాఘవరావు, బొలిశెట్టి కృష్ణయ్య,గేదేశి లక్ష్మణ్, ఓరుగంటి కిట్టు, హనుమంతరావు, న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, కిట్స్ కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి, చెన్నకేశవరావు, బిజెపి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు : యార్లగడ్డ

కృష్ణా జిల్లా ప్రతినిధి(ఉంగుటూరు) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఉంగుటూరు మండలం ఓంద్రంపాడు, లంకపల్లి, ముక్కపాడు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రజల విజ్ఞప్తులు స్వీకరించి వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముక్కపాడు గ్రామములో రూ.12 లక్షల ఖర్చుతో చల్లగుళ్ల సత్యనారాయణ స్థలం నుండి గ్రామ సచివాలయం వరకు, మేకల సీతమ్మ ఇంటి నుండి మేకల వెంకటేశ్వరరావు ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్లను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చామని ఈ పథకాన్ని ఇప్పటికీ అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు వివరించారు. మహిళా అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డ్వాక్రా మహిళలకు 13 శాతం ఉన్న వడ్డీని 11 శాతాన్ని తగ్గించి రూ. 28 వేలకోట్లు లింకేజీ రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రంలోనే గన్నవరం ప్రముఖ స్థానంలో నిలవబోతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు చెప్పిన ఎమ్మెల్యే వెంకట్రావ్ అభివృద్ధి పరంగా గన్నవరంను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో తాను ఒక్క పైసా అవినీతికి పాల్పడలేదని గత వైసీపీ ప్రభుత్వ పాలకుల మాదిరిగా మట్టి దందాలు చేయలేదని ఏ ఒక్కరిమీద అక్రమ కేసులు బనాయించలేదని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తలు గ్రామాల్లో తలేత్తుకుని ప్రతి ఇంటికీ వెళ్లి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ కొలుసు రవీంద్ర, ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, మల్లెల శివరంగారావు, జల్లెడ చిన్న పుల్లయ్య, అరికట్ల రవి, మాయరా రమేష్, జల్లెడ శ్రీమనరాయణ, రామిరెడ్డి బాల కృష్ణ, కర్రే ప్రేమ కుమార్, కొండ రాంబాబు, నక్క వేరా వెంకటేశులు, టీడీపీ సీనియర్ నాయకులు కొండేటి వెంకటేశ్వరావు, అరుమళ్ళ కృష్ణ రెడ్డి, చల్లగుళ్ల షణ్ముఖ్, డీ సీ అధ్యక్షులు తుమ్మల జగదీష్, కొలవెన్ను నాగబాబు, రాజమన్నర్, దాసరి నాగేంద్ర, తెలుగు యూవత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, వంగ అయ్యప్ప రెడ్డి, బజవాడ నాగేశ్వరావు, కొమ్మినేని బాబీ, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-15 వాయిస్ టుడే: ఇటీవల అమెరికాలో నాసా అంతర్జాతీయ స్థాయిలో ఎన్ ఎస్ ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ రెండు వేల ఇరవై ఐదు లో స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు విజయ ప్రభంజనం సృష్టించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా ఇరవై ఐదు దేశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భారత్ కు మొత్తం అరవై బహుమతులు లభించగా అందులో ముప్పై వరకు శ్రీ చైతన్య విద్యార్థులు సొంతం చేసుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ప్రత్యేక బహుమతి పొందినశ్రీ చైతన్య విద్యార్థులు విందుమహాలక్ష్మి, హర్షిని,నాగచైతన్య ,వర్షిత్ ,నిహాల్ సాత్విక్ ప్రత్యేకమైన అభినందలు తెలుపుతూ వారికి నాసా సర్టిఫికెట్ మెమొంటోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## సింగరేణి మహిళా జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 15: సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ,కరస్పాండెంట్ జి కె కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ టి సంధ్యారాణి అధ్యక్షతన సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ' సేవింగ్ అవర్ ప్లానెట్ బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ ' పైన సింపోజియం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా డాక్టర్ ఎం పూర్ణచంద్రరావు అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ బొటని , రామచంద్ర డిగ్రీ కళాశాల కొత్తగూడెం, డ్ రమేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ బొటని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం పూర్ణచంద్రరావు మాట్లాడుతూ భూమికి వున్న సమస్యలు, వాతావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, తగు చర్యలు, భవిష్యత్తులో మన జీవన విధానం ఎలా మార్చుకోవాలో అంతరించి పోతున్న, జంతు, వృక్ష జాతులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినీలకు చక్కగా వివరించారు. డి రమేష్ మాట్లాడుతూ మైక్రో ప్లాస్టిక్ వల్ల నష్టాలు అవి మన శరీరంలో అవయవాలపై చూపే ప్రభావాన్ని చక్కగా వివరించారు. కరస్పాండెంట్ జి కె కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మానవ దేహం లోకి వెళ్ళినపుడు కలిగే నష్టాలు, క్యాన్సర్ ఎలా వస్తుందో వివరించారు . ప్రిన్సిపాల్ టి సంధ్యారాణి మాట్లాడుతూ సస్టైనబుల్ ఎన్విరాన్ మెంట్ ఎలా అభివృద్ధి చేయాలో సింగరేణి సంస్థ లో పాటించే పద్ధతులను సింగరేణి యాజమాన్యం ఎలా నిర్వహిస్తుందో వివరించారు. ఈ కార్యమంలో కాలేజి లెక్చరర్లు జె శ్రీలత, వి రమాదేవి, లైఫ్ సైన్స్ విభాగం అధ్యాపకురాళ్ళు ఎం భాగ్యమ్మ, పి సృజనకుమారి, డి అరుణ కుమారి, ఎస్ఎన్ శ్రీలత 300 మంది విద్యర్థినులు పాల్గొన్నారు.

# బాడ్సి సబ్ స్టేషన్‌లో ప్రత్యామ్నాయ విద్యుత్‌లైన్‌ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### ం-తాణాకుర్దు లో ఈత వన మాహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



మోపాల్, జూలై 15::నిజామాబాద్ నియోజవర్గంలోని మోపాల్ మండలం బాడ్సి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్లను సబ్ స్టేషన్ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులోనే భాగంగా 33/11 కె.వి విద్యుత్ డిచ్పల్లి నుండి బాడ్సి గ్రామానికి కరెంటు లైన్ ను వేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరమని, పంటలకు ఎలాంటి నష్టం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ పి డి సి ఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక లైను వేయడానికి 28 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. 120 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టమని ధర్పల్లి సబ్ డివిజన్ కోసం ప్రతిపాదనలు పంపించామని, డివిజన్ ఏర్పాటు చేసుకొని, వివిధ 12 గ్రామాలకు సబ్ స్టేషన్లు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను కోరినామని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ శాఖ కు సంబంధించిన ఉద్యోగులు గతంలో కంటే ఈసారి బాగానే పనిచేశారని ఎమ్మెల్యే అభినందించారు. మోపాల్ మండలంలోని తాణాకుర్దు గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఏర్పాటుచేసిన ఈత వన మహోత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమాహోత్సవంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం పర్యావరణ సమస్య ఎదుర్కొంటుందని, భూతాపం పెరిగి వాతావరణంలో సమస్యల లోపిస్తుందని, ఇటువంటి సమస్య రాకుండా ప్రతి కుటుంబం 6 మొక్కలు నాటాలని, సంరక్షించి భావితరాలకు అందించాలని ఆయన అన్నారు. గ్రామంలో ఇల్లు లేని పేదలకు, అర్హత ఉన్నవారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కట్టిబడి ఉన్నానని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి,పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఎన్ డి సి సి బి వైస్ చైర్మన్ నల్ల శేఖర్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ రాపల్లి రవీందర్ రమేష్ రెడ్డి,ఏ డి ఈ బాలేష్ కుమార్, ఎక్సైజ్ ఈ ఎస్ మల్లారెడ్డి, సిఐ సుస్మిత,ఎస్సై మల్లేష్, మండల అధ్యక్షులు ఎల్లోల సాయ రెడ్డి, గిరిజన కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య రెడ్డి, గంగ ప్రసాద్, అరికెల రాజారెడ్డి, జలంధర్ రెడ్డి,లింగన్న ప్రవీణ్ అధికారులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## శీత్లా భవాని ఉత్సవాలకు హాజరైన ం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

### సాతీ భవాని అమ్మవారి ఆలయానికి బోర్, కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని హామీ

కరీంనగర్, జూలై 15(వాయిస్ టుడే): కరీంనగర్ లోని పద్మానగర్ బైపాస్ చౌరస్తా కట్టరాంపూర్ సమీపంలోని బంజారాల ఆరాధ్య దైవం సాతీ భవానీ అమ్మవారి ఆలయానికి ప్రహార గోడ నిర్మించడంతోపాటు బోర్ వేయిస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.గిరిజనుల తొలి పండుగైన శీత్లా భవానీ ఉత్సవాలకు బండి సంజయ్ హాజరయ్యారు.గిరిజనులతో కలిసి సాతీ భవానీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలంలో భయంకరమైన అంటు వ్యాధులు రాకుండా చూడాలని, సమాజం బాగుండాలని,పశు పక్ష్యాదులు బాగుండాలని, పంటలు బాగా పండాలని మొక్కుతూ ఏడుగురు అమ్మవార్లకు మొక్కులు చెల్లించే పండుగే శీత్లా భవానీ ఉత్సవమని తెలిపారు. ఏ స్వార్థం లేకుండా సమాజం బాగుండాలని కోరుకుంటూ సాతీ భవానీ అమ్మవారికి మొక్కుతూ పండుగ చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. వెయ్యేళ్ల నుండి ఈ పండుగను జరుపుకుంటున్న గిరిజనులు ప్రతి ఏటా అందరూ ఒకే చోట చేరి కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.



## సెయింట్ ఆంథోనిస్ విద్యార్థుల విజయభేరి

కృష్ణా జిల్లా ప్రతినిధి(ఉంగుటూరు): ఈ నెల 11 నుంచి 13 వరకు తిరుపతి లో జరిగిన స్టేట్ లెవెల్ గ్రేంప్లింగ్ రెస్లి%శీ%గ్ పోటీలో మొత్తం 24 మంది విద్యార్థులు పాల్గొనగా 15 మందికి గోల్డ్, 5 గురికి సిల్వర్, 4 గురికి బ్రోన్జ్ మెడల్స్ లభించాయి.వరుసగా రెండవ సారి స్టేట్ లెవెల్ లో మూడవ స్థానం లో నిలిచింది.పి. టి. శ్రీనివాస్ కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ గ్రేంప్లింగ్ డిపార్టుమెంట్ ప్రెసిడెంట్ రేఖ రాణి ఉత్తమ రాష్ట స్థాయి కోచ్ గా సత్కరించి అభినందించారు. ఈ అవార్డులతో సెయింట్ ఆంథోనిస్ స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు, తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## భార్యాభర్తల పంచాయతీలో తలెత్తిన వివాదం!

### ఇరు వర్గాల మధ్య ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు మృతి

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ కరుణాకర్, ఏసీపి, గజ్జి కృష్ణ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జులై-15 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం సుగ్లా%శీ%పల్లిలో మంగళవారం పెట్రోల్ పంప్ సమీపంలో భార్య భర్తల పంచాయతీ జరుగుతుండగా ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి అమ్మాయి తరపున ఒకరు కత్తులతో అబ్బాయి తరపున తరపున వారిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడగా, మోటం మల్లేష్ అనే వ్యక్తి నలబై సంవత్సరాలు మృతిచెందారు. గాండ్ల గణేష్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండటంతో హాస్పటల్ తరలించగా మార్గం మధ్యలో చనిపోయారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు.మరోముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి అమ్మాయి వర్గమే సఫారి మూటను పంచాయతీకి తీసుకొచ్చారని అబ్బాయి వర్గం ఆరోపించింది ఈ ఘటనకు సంబంధించిన సమాచారం మరింత చేయాల్సి ఉంది. దాడి అనంతరం అమ్మాయి తరఫున బంధువులు పంచాయతీ వద్దనుండి పరారయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదిలో ఉన్న మోటం మల్లేశం మృతదేహాన్ని డీసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ పరిశీలించారు. సిఐ సుబ్బారెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు శ్రవణ్ కుమార్ సిహెచ్ సనత్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు..



## జడ్పిటిసి గా పోటీలో ఉంటా ఆశీర్వదించండి

### గీత కార్మికులతో మాట్లాడుతున్న అజయ్ గౌడ్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-15 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల జడ్పీటీసీగా పోటీలో ఉంటానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని గర్రెపల్లి సర్పంచ్,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ కోరారు. మండలంలోని రేగడి మద్దికుంట, అల్లిపూర్ గ్రామాలలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గీత కార్మికులతో కలిసి మాట్లాడారు. తనకు అవకాశం ఇచ్చి ఆదరించాలని కోరడంతో సానుకూలంగా స్పందించారు. రిజర్వేషన్ అనుకూలిస్తే, జనరల్ లోనైనా జడ్పిటిసి గా పోటీలో ఉంటానని , పార్టీలను ముఖ్యం కాకుండా వ్యక్తులను చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ప్రజలకు జవాబుదారితనంగా పనిచేసే వారిని ఆశీర్వదించి, చట్టసభలకు పంపిస్తే మండలంలో ఉన్న సమస్యలను తీర్చేందుకు తన వంతు కృషి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. వారితోపాటు పలు గ్రామాల్లో ముఖ్య నాయకులు కలిసి తనకు మద్దతుగా నిలవాలని కోరారు. వారు సైతం సానుకూలంగా స్పందించారు.గర్రెపల్లి సర్పంచ్ గా గ్రామానికి ఎనలేని సేవ చేశానని, పలు గ్రామాలకు సామాజిక సేవలు చేయడంతో పాటు ఆలయాలకు విరాళాలు అందజేశానని చెప్పారు. విద్యా వైద్యంతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో పనులు జరిగేలా తన వంతు ప్రయత్నం ఉంటుందని వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధితోపాటు రహదారుల నిర్మాణం చేసి అభివృద్ధిలో తన వంతు ప్రయత్నంలో ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట గీత కార్మికులు సంఘ నాయకులు సహ పలువురు పాల్గొన్నారు..